రేపు బీఆర్ఎస్ గిరిజన గర్జన సభ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం గిరిజన గర్జన సభ నిర్వహణపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సభ నిర్వహణ కోసం గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులతో కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, ఎంపీటీసీ కుమార్, పంతునాయక్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్‌నాయక్, శ్రీనునాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మాడ్గుల: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్(ఆర్ఎస్‌పీ) విజయానికి అందరూ కలిసి రావాలని ఆర్ఎస్‌పీ సపోటర్స్ ఆర్గనైజర్ శ్రీధర్, గోవిందు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కోల్కులపల్లి, గుడితండాలో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఆర్ఎస్‌పి సపోటర్స్ ఆర్గనైజర్ సభ్యులు పద్మ యాదయ్య, వరుణ్, రాంబాబు, మహేశ్, రజిని, జనార్ధన్ పాల్గొన్నారు.

'పది'లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ గ్రేడ్లు సాధించి సత్తాచాటారు. మెజార్టీ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు అభినందించారు.

– సాక్షి, నెట్‌వర్క్



మాడ్గుల: విజయ చిహ్నం చూపిస్తున్న ఇర్విన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, టీచర్లు


గాయంత్రి (9.8)


ప్రజ్వల్ సాగర్ (9.8)


చరణ్‌కుమార్ (9.8)


బీ.చరణ్ (9.8)


దుర్గా లక్ష్మి (9.8)


దీక్షిత (9.8)


మౌనశ్రీ (9.7)


శ్రావ్య (9.7)


సంజన (9.5)


బిందు (9.5)


కల్యాణి (9.5)


వెంకటేశ్ (9.3)


గణేష్ (9.3)


నందిని (9.3)

నియామకం

యాచారం: మండల పరిధిలోని తక్కళ్లపల్లికి చెందిన విజయనాయక్‌ను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ జి.రామారావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు కార్యాలయంలో పలువురు న్యాయవాదులు విజయనాయక్‌ను ఘనంగా సన్మానించారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని విజయనాయక్ తెలిపారు. న్యాయవాదులు.. ప్రదీప్ కుమార్, నరేష్‌కుమార్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పదిలో 'నాగుర్జున' విద్యార్థుల సత్తా



విద్యార్థులతో నాగార్జున విద్యాసంస్థల అకడమిక్ డీన్ రాజశేఖర్, ఉపాధ్యాయులు

వనస్థలిపురం: పదవ తరగతి ఫలితాల్లో నాగార్జున విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మరోసారి తమ సత్తా చాటారని ఆ విద్యాసంస్థల అకడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. జీపీఏ 10కి 10 పాయింట్లు 50 మంది విద్యార్థులు, 9.8 పాయింట్లు 72 మంది, 9.7 పాయింట్లు 73 మంది, 9.5 పాయింట్లు 71 మంది, 9.0 పాయింట్లకు మించి 458 మంది సాధించారని ఆయన తెలిపారు. మంగళవారం వనస్థలిపురం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో నాగార్జున పాఠశాలల ప్రిన్సిపాళ్ల, ఇన్‌చార్జిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హయత్‌నగర్: కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మునుగనూరులో కాలనీ సంక్షేమ సంఘాలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూరాధ, కౌన్సిలర్ స్వాతి, నాయకులు మంగమ్మ, శివకుమార్ పాల్గొన్నారు.

మల్లురవిని గెలిపించాలి..

కడ్తాల్: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా మంగళవారం మండల పరిధిలోని అన్మాస్‌పల్లిలో పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడి ఉన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డీసీసీ కార్యదర్శులు డిగ్రీ కృష్ణ, రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణ, మాజీ ఎంపీటీసీ రాములు, నాయకులు పాల్గొన్నారు.



హయత్‌నగర్: మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

ఆమనగల్లు మండలంలో..

ఆమనగల్లు:మండలంలోని ఆకుతోటపల్లి, గౌరారం గ్రామాల్లో మంగళవారం పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కల్వకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇందిరా శోభన్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి: బీజేపీ

తుర్కయంజాల్: ఆరు గ్యారెంటీల పేరుతో అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి పురుషోత్తం పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు మద్దతుగా మంగళవారం పురుషోత్తం ప్రచారం నిర్వహించారు.న్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, ప్రేమ్‌సాయి, నవీన్, మోహన్, శ్రీకాంత్, లచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.